కథానిక:

# వెన్నుగాచిన సత్యం

"సుప్రభాతమ్"

సూర్యగోళం వంపగజాల దగ్గ రాజేస్తున్నంత వేడిగా ఉంది మొఖం.

పళ్ళు మరొక్కసారి పటపట లాడించాడు.

కరణంగారింట్లో గోడగడియారం ఎనిమిది సార్లు కొట్టుకుంది! వెన్నుమీద చరిచినట్టయింది!

ఇదేవేళ! ... ఈ రోజుతో తేలాల' పై కండువా యేసుకొని లెగిచాడు.

రచ్చబండ నిశ్శబ్దంగా మూలిగింది. ప్రక్క సాగుతున్న రాజకీయాలు జోరుగా ఉన్నాయి.

సినిమాహాలు దగ్గరకొచ్చాడు. కిళ్లీకొట్టు మూసివుంది. ఆలోచనలు చెలరేగాయ్!

"ఛా ఎంకాయ్ యిట్టా సేత్తాడనుకోలా! అసలు ఆ యెదవని చేరదియ్యటం నాదేతప్పు. లేకుంటే యింతదాకా రాదు వ్యవహారం'... బరువుగా మూల్గింది హృదయం.

సినిమాహాలు లైట్లవెలుతురు దాటాడు. దట్టంగా అలుముకొన్న చీకటిలో అడుగు పెట్టాడు.

"నాగులుగాడు చెప్పిందాకా తెలియలా ఆయెదవిట్టా చేస్తున్నాడని. మంచోడనుకుంటే తగినశాస్తే చేస్తున్నాడు!... కానీయ్. పాముకు పాలుపోసి పెంచినట్టయిందన్న మాట..."

''ఎక్కడికిపోతాడో సూత్తాగా!.. మనతో మంచిగుంటే మంచే!... పగొచ్చిందంటే తాచుపాము పగే!...''

అనాలోచితంగా సందుమలుపు తిరిగాడు. నిశీధిని చీల్చుకుంటూ అడుగులు మెల్లగా పడుతున్నాయి.

"యెదవకుండ! అన్నా, అన్నా అని పిలుత్తుంటది. ఇదే బలేసోద్దెంగా వుంది"

రాత్రికూడా యిదేవేళ. కొంచెంముందుగా కళ్లుంటే బతుకంతా బయట పడిపోయేదే!...

ఆకాశంలో మబ్బుల వెనక మెరిసే మెరుపుల్లా, ఆ అంధకారంలో నాగులుగాడు అన్న మాటలు హృదయంలో తళుక్కు మంటున్నాయ్!

''నీపెళ్లాన ఎంకాయ్ మచ్చిక జేసుకొంటున్నాడు!. కాస్త జాగర్తరా!...''.

అంతకంటే బాకుములుకుల బాధ నయం!

అమావాశ్యనాడు జగాన్ని ఆవరించిన చీకటిలా హృదయమంతా ఎంకాయ్ మీద ద్వేషంతో నిండిపోయింది.

''వాడికెంత సాయంజేశాను. కానీయ్!... ఇవ్వాళతో ఆఖరు. చెట్టుకింద పెళ్లొన్నుంచుకొని, దిక్కులేక పడివుండి నోడికి పదిరూపాయలిప్పిచ్చిందాకా గతిలేక పోయె! నేనిచ్చిన డబ్బుతో వేరుశనక్కాయల బల్లొకటి బెట్టుకొన్నాడు సినిమాదగ్గర దాంతో ఒక గుడిసె వేసుకొన్నాడు. యివ్వాళ కలిసొచ్చి కిళ్లీకొట్టు పెట్టుకొంటనే కొమ్ములొత్తయ్యా!...అదృష్టం పట్టుకుంటే అల్పబుద్ధి పుడుతుందా!...చూస్తా ఏకు మేకయిందన్న మాట!... వీడి అంతు తేలుస్తా.''

రాత్రి యింటికెళ్లేసరికి వెళ్లిపోతున్నాడు ఎంకాయ్!... అక్కడేనిలేసి అడుగుదా మనుకున్నాడు. కానీ .... అసలు సంగతి కనుక్కోవాలని వెనక్కు తిరిగాడు తను. అక్కడికీ దాన్నడిగి చూశాడు తను

''ఎంకాయ్ ఎందుకొచ్చి పోతున్నాడు'' అని,

''ఎంకయ్యన్నని రూపాయడిగా వంటగా. తెచ్చియిచ్చి పోతున్నాడు''... అన్నది!... దాని మొఖం చూస్తుంటే యెంచుకో నోరు మెదపలేక పోయాడుతను!... అయినా ఒక్క ప్రక్క అనుమానం పీకుతూనేవుంది రంకు నేర్చింది బొంకు నేర్వకుండా వుంటుందా! అనిపించినా మాట్లాడలేక పోయాడు తను.

''డబ్బిచ్చి నన్ను లొంగదీసు కుంటున్నాడా?... డబ్బుతో నా పరువు తీద్దామను కున్నాడా?... అని అనుకున్నా యీళ్ల తతంగమంతా కనుక్కోవాలని మెదలకుండా వుండిపోయాడు తను.

చీకట్లో నాలుగురోడ్లూ కలసే దగ్గర గుడికి ముందుగా పాతిన బొడ్రాయి కాలికి తగిలింది.

''అబ్బా! పాడురాయి!''...అని బాధగా మూలిగాడు.

''యివ్వాళ వాడు నాయింట్లో కనిపించాలా! నాసామిరంగా యికవాడి పనిఆఖరే!. ఛా! ఇట్టాబోతే యేం చెయ్యలేం... కొంచెం మత్తు తగలాలి... మనోళ్లు చెప్పినట్టు మత్తు లేకపోతే అంత ధైర్యం వుండదు ...తీరా ఆడకి పొయ్యాలకే వాడేదోచెప్పి సరిపెడ్తే వూరుకోవాల్సి వస్తది. మత్తుగా వుంటే నాయాలి మొఖం చెక్కనూ!''. అనుకున్నాడు మదిలో.

కొంచెం దూరంలో ఒక పూరిపాకలో దీపం మిణుకు మిణుకు మంటుంది.

అటువైపు నడకసాగించాడు. అదే గవళ్లోళ్ళుండే వాడకట్టు. పాకలో కాలుబెట్టాడు.

''రాబాబూ! యిట్టా మంచంమీద కూర్చో''... అంటూ లేచినిలబడింది ఎల్లమ్మ. మౌనంగా కూర్చున్నాడు. ఎల్లమ్మ లోపలికెళ్లి సారా, గ్లాసు తెచ్చి ఎదురుగా కూర్చుంది.

''ఎంత బాబూ!''

''గ్లాసెయ్యిచాలు!...'' ఆమె పోసిచ్చింది. గ్లాసందుకున్నాడు.

ఆ వాసనకు ముక్కుపుటాలదిరిపోయ్యాయ్!... ఎట్లాఉంటదో!... తనకు తెలియని క్రొత్తనుభవం.......!... ఎట్లాగ్రాగాలో!...

(తరువాయి 21 వ పేజి)

## ★ వెన్నుగాచిన సత్యం ★

(9 వ పేజీ తరువాయి)

"కొత్తలాగుంది. అట్లాచూస్తే తాగలేవ్లే బాబూ. కళ్లు మూసుకుని గట గటా త్రాగెయ్యి. నేను కారం పట్టుకొస్తాను." అంటూ లోపలికెళ్లింది.

గొంతులో పోసుకున్నాడు. కారుగావుంది. నోరంతా చేదుగా, విషంలా వుంటని పించింది. దగు రెగొచ్చింది. గ్లాసు దించేశాడు!... కళ్ళల్లోనీరు తిరగాయి వాంతొచ్చినట్లయింది.

"బాబూ ఇంత కారంతీసుకో!...తిరగా మిగతా తాగుకన్న"...అంది కారం నోట్లో వేసుకొన్నాడు. కొంచెం నెమ్మదించింది ఎట్లాగైనా తాగాలి!... లేకపోతే తను యేంచేయలేడు!... గబ గబా గ్లాసందుకొన్నాడు. కళ్లు మూసుకొని గట గటా త్రాగాడు మళ్లీ కొంతకారం చప్పరించాడు.

"ఎంత"...అన్నాడు.

"ముప్పావలా"... అందామె. ఆమెకు డబ్బులిచ్చి బయిల్దేరాడు! కొంతదూరం వరకూ బాగానే నడిచాడు.

ఎంకాయ్ మీద కసి పెరిగింది. ఆలోచనలు విపరీతంగా ముసురుకొన్నాయి.

"ఎంకాయ్! నువ్వింత జేత్తావనుకోలేదురా! స్నేహితంలో యింతకుట్లు దాస్తావనుకోలా! సరేలే యెక్కడి కెడతావ్!"...

మళ్లీనాగులు అన్నమాటలు ఎక్కణ్నించో వచ్చి శూలాల్లా గుచ్చుకున్నాయి హృదయంలో!...

"నువ్వుగాబట్టి దచ్చు నాయాల్లా వూరుకున్నావ్!... నేనైతే యీపాటికి పాతేసేవాణ్ని." దేహాన్ని ఎవరో ముక్కలు ముక్కలుగా నరుకు తున్నట్టనిపించింది.

కళ్లుతిరగడం మొదలెట్టాయి!... ఒళ్లు మైకం కమ్మినట్టయింది!...

"నాగులుబావా! నేనంత యెదవనుగాదు' చూస్కో! నా తడాఖా చూపిస్తాను." అని సమాధాన పరుచుకున్నాడు.

అడుగులు తడబడుతున్నాయి! తూలుతున్నాడు. ఏదో క్రొత్తశక్తి అతన్నావరించింది. వేగంగా ముందుకు అడుగులు వేస్తున్నాడు.

"ఇట్లాగే వుండాల ఇప్పుడు కనబడితే ఒక్కవేటుతో ఎంకాయ్ గాడు యమలోకంలో వుంటాడు!—ఆ ఖచ్చితంగా యమలోకమే పోతాడు. స్నేహితుణ్ని మోసగిస్తే స్వర్గా కెట్టా బోతాడు!

తన ఇల్లింకా ఇరవై గజాలుంది. చుట్టూ నల్లని చీకటి వ్యాపించి ఉంది.

గుండెవేగం హెచ్చింది. తన యింట్లోంచి వచ్చి అవతలి వీధిలోకి పోతుందొక మానవాకారం!"

"రేపు చెప్తాలే అన్నా" అని లోపలి కెళ్ళింది తన పెళ్ళాం.

వాడే! ఎంకాయ్‌గాడే! సందేహంలేదు' ఛీ! ఆపాక దగ్గర ఆలశ్యమయింది. లేకపోతే తెలిపోయ్యేదే!.... నామొఖం ఇంకా తేలడానికేముంది!... నిన్నంటే దబ్బిచ్చిపోడానికొచ్చాడు. ఇయ్యాలెందుకొచ్చాడు? రేపెందుకొస్తాడు??–

దానికి 'అన్నా, అన్నా' అంటూ ఇంతపని ఎట్టా చేత్తుందో సిగ్గులేకుండా!

'వస్తాడు! ఎందుకు రాడు. నేను తొమ్మిదింటికిగానీ ఇంటికి రానని నువ్వింత పని చేస్తున్నావన్నమాట!' ఇంట్లోకివెళ్ళ బుద్ధికాలేదు. గొడ్లపాక దగ్గరికెళ్ళాడు.

గొడ్లపాకలో మేత సరికే గొడ్డలందుకున్నాడు. త్వరత్వరగా అంగలేసుకుంటూ ఎంకాయ్ ఇంటివైపు బయల్దేరాడు!...

మలుపు తిరిగిన ఎంకాయ్ ఆ కటిక చీకటిలో కనుపించలా!

'నన్ను జూచి వెళ్ళిపోయావంటరా పిరికి నాయాల!— నీయింటికాడే నిన్ను నరుకుతా!–' అంటూ ఆవేశంగా పరుగులా నడుస్తున్నాడు.

నాగులుబావెంత మంచోడు! వాడు నాకు చెప్పిందాకా, నా యెదవబుర్రకి తోచలే!!

వాడికి చెయ్యెత్తి దండం పెట్టొచ్చు!— నన్ను మేల్కొలిపాడు!!—

'కానీయ్. అయెదవగతి యీవాలతో ఆఖరు—

ఎంకాయ్ గుడిసె దాదాపుగా వచ్చాడు. గుడిసెలో గుడ్డిదీపం గుట్టుగా వెలుగుతోంది'

చుట్టూ కాటుకంత చీకటి!— గుడిసె ముందు భాగంలో పంచాయతీ లైట్ స్తంభం వుందగాని లైటుమాత్రం లేదు! గుడిసెలోంచి బయటికొచ్చిందొక మానవాకారం.—

గుడిసెముందు పదిగజాల దూరందాకా కదిలిందా మానవరూపం. అతన్ని చూశాడు.

ఆవేశం, కోట్టులు తెంచుకుంది. వెనకాలగా వెళ్ళాడు.

'ఎంకాయ్! నీయమ్మ దెబ్బకో'— అనుకొన్నాడు మనసులో!— అంతే! యెత్తిన గొడ్డలి మెడమీద పడింది. 'అమ్మా' అని గావు కేకపెట్టి కూలిపోయి,మూటలా పడ్డాడావ్యక్తి

పంపుల్లోంచి కారుతున్న నీరులా చిమ్మిన రక్తం గుడ్డలనిండా అయింది. అప్పటికి గానీ భయం ప్రవేశించలా! అదుర్దాగా అక్కడినుంచి పరుగెత్తాడు!

'యివాళేంది మామా! పొగాకెట్టా వచ్చి నావ్'—అంది పేరమ్మ నవ్వుతూ!

'అదికాదే అమ్మాయ్! ఇందాక వెచ్చాలకి పోయి కొట్టుకాడ కెళ్ళకుండా, యిట్టాగా యింటికొచ్చినా. అన్నం తిన్నాక పోవాల. ఇంతలో ఆ రాములు పెళ్ళాం ఎందుకో రమ్మంటే యెళ్ళొత్తన్నా—'

'కొట్టు బాగా సాగుతుందా?—'

'మా రాములుగాడి పున్నెమా అని యిట్టా బతుకుతున్నాములే! తొందరగా యియ్యి. కొట్టుకాడి కెళ్ళాలి—'

'రాములుగాడు చానామంచోడు మామా!' అంటూ పొగాకు కాడిచ్చింది.

(తరువాయి 28 వ పేజీ)

సహృదయులైన తెలుగు సోదరులు ముఖ్యంగా తెలుగుభాష పరిపాలనా వ్యవహారాల్లో తేదల్చుకున్నవారు ఈ విషయంలో తగు శ్రద్ధ చూపిస్తారని ఆశిస్తూ ఈ ప్రపోజలు చేయడమైనది.

రోమన్ తెలుగు ఎంతవరకూ ఆచరణలో పనికివస్తుందో అన్న సందేహముఅక్కరలేదు. సేన(Army)లో రోమన్ ఉర్దూ (Urdu in Roman Script) రాజ్యం చేసింది. ఇప్పటి పరిస్థితి తెలీదు. రోమన్ తెలుగు టైపు, అచ్చు. మొదలైన వాటిలో ఉత్పన్నమయే అనేక సమస్యల్ని పరిష్కరించవచ్చు. అయితే భయపడకుండా (మనమేం అవుతామో మనజాతి ఏమవుతుందోనన్న,) ఆచరించగల సహానం కావాలి. అది మనలో లోపించ లేదు.

—

## వెన్నుగాచిన సత్యం

(21 వ పేజి తరువాయి)

'కాదంటే మరి. అమ్మాయ్'— ఫుగాకు చుట్ట చుట్టుకుంటూ ఇంటివైపు బయల్దేరాడు.

ఇంటిముందు గుంపుగా పోగయిన జనాన్ని చూచి ఆశ్చర్యపోయాడు. గబ గబా వెళ్ళి చూచాడు. నెత్తుటి మడుగులో ముప్పలావున్న నాగులు శవాన్ని జూచాడు. 'నాగులుగాడిని ఎవరో నరికారు!' అంపరూ ఆశ్చర్యంలో మునిగిపోయారు!... ఎవరిమట్టుకువాళ్ళు తమ మీద యేం నిందవస్తుందోనని తప్పుకొన్నారు. కళ్ళల్లో నీళ్ళు తిరిగిన ఎంకాయ్ అక్కడే నిలబడిపొయ్యాడు!....

ఆ నిశీధి వింత ప్రకృతిలో సత్యం నృత్యం జేసిందొక్కక్షణంసేపు.

# ★ ధన్యజీవులు ★

ప్రసూనమెందుకు వికసించును ?
సురభిళమది పంచుటకని,
మనమది ఆస్వాదించుట
కని ఎవరైనను అందురు.
దరిచేరక ముందె బెదరు
కేలూనక ముందె వణకు,
వాడి పోదునని భయమో ?
నలిగి పోదునని భీతియొ ?
పోనీ, చెట్టునె ఉంచిన
ఎంతకాలమట్లు నిలుచు ?
నేడో, రేపో, వాడిపోద ?
వాడి గాలి రాలిపోద
ఎవరానందించి రట్లు ?
ఎవరనుభవించిన యట్లు ?
మరీ సుమజన్మమీ భువిని
సార్థకమయ్యే దదెట్లు ?
లేలేత లతాగ్రాలను
బాలసుమ మలరారుచు
కొదమ తుమ్మెదల కాహ్వా
న దరహాసము సేయుదా ?
మలయానిల మధుర వీచి
కల దోరగుచు కలలు కనెడి
కలికి పూవుటెద నాస
గోరని జడుడును కలడో ?
కలుకు టమ్మ సూర్యకరము
జారిపడని సుమరాజము
వాణీ పద మంజీరము
చెంతనుంచు టే పుణ్యము !
ఆపుణ్యము మదినెంచియు
బ్రహ్మీ శుభ ముహూర్తమున
కన్నె పూవు గోయనెంచు
కరములెంత ధన్యములో ?

—చంద్రమోహన్, కోణార్క.